15న సమావేశం

అచ్చంపేటరూరల్, సెప్టెంబర్ 14 : నేడు పట్టణంలోని ఆదర్శనగర్‌లో మాలమహానాడు భవనంలో ఉదయం 10 గంటలకు నియోజకవర్గస్థాయి బంధుమిత్రుల సమావేశం నిర్వహిస్తామని మాలలు అధికసంఖ్యలో హాజరుకావాలని మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం శనివారం ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాలల గొంతుకోసిందన్నారు. సమావేశానికి మాలమహానాడు పెద్దలు, ఉద్యోగులు, విద్యావంతులు, యువకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

తిప్పారెడ్డిపల్లిలో పోషణ్ అభియాన్

వంగూరు, సెప్టెంబర్ 14 : మండలంలోని తిప్పారెడ్డిపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ్ అభియాన్ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ పద్మ మాట్లాడుతూ పౌష్టికాహారం, చిరుధాన్యాలు వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ లలితమ్మ, ఏఎన్‌ఎం వెంకటమ్మ ఉన్నారు.

ఆదమరిస్తే అంతే..!

- ప్రమాదకరంగా రోడ్లు
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

అచ్చంపేటరూరల్, సెప్టెంబర్ 14 : మండలంలోని చౌటపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో తుమ్మలకుంట వద్ద గల బ్రిడ్జిపై ప్రయాణించే వివిధ రకాల వాహనదారులు ఆదమరిచి పక్కకు వెళ్తే అంతే సంగతులని గ్రామస్తులు పేర్కొన్నారు. చౌటపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. బిడ్జి గుండా వెళ్లే వాహనదారులు ఆదమరిచి వెళ్తే తుమ్మలకుంటలో దూసుకెళ్లే ప్రమాదం ఉంది. అచ్చంపేట నుంచి చౌటపల్లికి వెళ్లే రహదారి తుమ్మలకుంట వద్ద రక్షణ గోడలు లేక వాహనదారులకు ప్రమాదాలకు గురవుతున్నారు. దీనికి కారణం బ్రిడ్జికి ఇరువైపులా తుమ్మలకుంట ఉండడంతో పెద్దగుంతను తలపిస్తుంది. బిడ్జికి ఇరువైపులా ఎటువంటి భద్రత చర్యలు అధికారులు చెపట్టలేదని రాత్రి సమయాల్లో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారులు బిడ్జిపై భద్రత చర్యలు చేపట్టి ప్రయాణికులకు రక్షణ కల్పించాలని అటువైపు వెళ్లే ప్రయాణికులు కోరుతున్నారు.

కల్వకుర్తి రూరల్ : ఎల్లికల్ గ్రామ సమీపంలో కోతలకు గురైన రహదారి

కోతలకు గురైన రోడ్డు

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 14 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వకుర్తి– ఎల్లికల్ ప్రధాన రహదారిపై ఇరువైపులా పలు చోట్ల కోతలకు గురైనాయి. రహదారి కోతలకు గురికావడంతో వాహనదారులు ఎదురుగా వచ్చే వాహనాలకు దారి ఇవ్వాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళలో రహదారికి అంచున ఏర్పడిన కోతలు కనిపించక ప్రమాదాల బారిన పడుతున్నారని ఎల్లికల్ గ్రామస్తులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారి అంచుల వద్ద ఏర్పడిన కోతలను మట్టితో సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.

అచ్చంపేటరూరల్ : ప్రమాదకరంగా చౌటపల్లికి వెళ్లే రహదారి

మంత్రి జూపల్లిని కలిసిన జర్నలిస్టులు

మంత్రి జూపల్లికి వినతిపత్రాన్ని అందజేస్తున్న జర్నలిస్టులు

కొల్లాపూర్, సెప్టెంబర్ 14 : మంత్రి జూపల్లి కృష్ణారావును శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో కొల్లాపూర్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కొల్లాపూర్‌లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను, ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

వృద్ధులను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

అచ్చంపేట, సెప్టెంబర్ 14 : సీఎం రేవంత్‌రెడ్డి పింఛన్ పెంచకుండా వృద్ధులకు మోసం చేసి అధికారంలోకి వచ్చారని అచ్చంపేట సీనియర్ సిటిజన్స్ కమిటీ అధ్యక్షుడు పాపిశెట్టి కృష్ణయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. అధికారంలోకి వచ్చి పదినెలలు కావొస్తున్న ఇప్పటివరకు వృద్ధులకు పెంచుతానని చెప్పిన రూ.4వేల పింఛన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఈ పింఛన్ కూడా సరిగ్గా రావడం లేదని, వృద్ధులకు మాట ఇచ్చి తప్పడం సరైంది కాదన్నారు. మాట నిలబెట్టుకోకుంటే కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరుతామని పేర్కొన్నారు.

తాసీల్దార్ బాధ్యతలు స్వీకరణ

బాధ్యతలు స్వీకరించిన శైలేంద్రకుమార్

అచ్చంపేట రూరల్, సెప్టెంబర్ 14 : అచ్చంపేట నూతన తాసీల్దార్‌గా శైలేంద్ర కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల కలెక్టర్ బదావత్ సంతోష్ చేపట్టిన పరిపాలన పరమైన సాధారణ బదిలీలో ఇక్కడ పనిచేసిన మురళీకృష్ణ ఇదే నియోజకవర్గం వంగూర్‌కు బదిలీ కాగా బల్మూరు మండలం నుంచి శైలేంద్రకుమార్ అచ్చంపేటకు వచ్చారు. డీటీ కృష్ణాజీ, కార్యాలయ సిబ్బంది నూతన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

దివ్యాంగులకు కొత్తపింఛన్ అమలు చేయాలి

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 14 : దివ్యాంగులకు తక్షణమే కొత్తపింఛన్ అమలు చేయాలని జిల్లా దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ శనివారం ప్రకటనలో తెలిపారు. రెండేండ్ల నుంచి పింఛన్ వెబ్‌సైట్ ప్రభుత్వం బంద్ చేయడంతో దివ్యాంగులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. సదరం క్యాంపులు ఏర్పాటు చేసి సర్టిఫికెట్ ఇస్తున్నారు కానీ పింఛన్ రావడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో దివ్యాంగులకు రూ.6వేలు, ఉచితబస్సుపాస్, బ్యాక్‌లాగ్ పోస్టులు, 2016 చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

కొల్లాపూర్, సెప్టెంబర్ 14 : కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్య అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని గణేశ్ మండపాలను ఆమె దర్శించుకున్నారు. ఆమె వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఘనంగా హిందీ దివస్

హిందీ అ,ఆ ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

వెల్దండ, సెప్టెంబర్ 14 : మండలంలోని గుండాల వద్ద ఉన్న ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో శనివారం హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ వర్ణమాల (అ,ఆ) అక్కృతిలో కూర్చోని గౌరవాన్ని చాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుమన్ ఉపాధ్యాయులు భాస్కర్, శంకర్‌లాల్, గజేందర్, సుధీర్, కురుమయ్య, అరుణ, కీర్తి, రీనా, వేద్‌పాల్, నగేశ్ ఉన్నారు.

రిమాండ్‌కు వ్యక్తి తరలింపు

బల్మూరు, సెప్టెంబర్ 14 : ఈనెల 7న బల్మూరు ఊరచెరువులో లభ్యమైన మహిళా మృతదేహం రేడమోని అనుషా(23)గా గుర్తించమని ఎస్సై గురుస్వామి శనివారం తెలిపారు. బల్మూరుకు చెందిన సొంట శివరాం పథకం ప్రకారం హత్య చేశాడన్నారు. హైదరాబాద్‌లోని నాగోల్ దగ్గర ఇద్దరు కలిసి ఒకేగదిలో కొంతకాలంగా ఉంటున్నారు. ఇద్దరు భార్య, భర్తల మాదిరిగా కలిసి జీవించారు. మృతురాలు పెండ్లీ చేసుకోవాలని అతనిపై ఒత్తిడి చేసింది. ఆమె బాధ తట్టుకోలేక సొంత గ్రామానికి వచ్చాడు. ఫోన్ ద్వారా ఇబ్బంది పెట్టడంతో ఈనెల 3న నాగోల్ వెళ్లి ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి మండలంలోని మైలారం గ్రామం మీదుగా ఊరచెరువు వద్ద గొంతు ను లిమి హత్య చే సి చెరువులో పడేశాడు. మృ తురాలి విషయం పత్రికల్లో, సోషల్ మీ డియాలో రావడంతో ఆమె దుస్తులు, శరీరంపై ఉన్న వస్తువులు, ఆనవాళ్లను నాగోల్‌లో ఇంటి ఓ నర్స్ గుర్తించడంతో విషయం బయటకు వ చ్చింది. నిందితుడు హత్య చేసినట్లు ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి కొల్లాపూర్ కోర్టులో హాజరుపర్చామని ఎస్సై తెలిపారు.

పీఆర్టీయూ మండల కార్యవర్గం ఎన్నిక

కమిటీకి నియామక పత్రాన్ని అందజేస్తున్న సంఘం నాయకులు

అచ్చంపేట టౌన్, సెప్టెంబర్ 14 : పీఆర్టీయూ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా అచ్చంపేట పట్టణంలో శనివారం ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు సూర్యశ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు బిచ్చానాయక్ పాల్గొని మాట్లాడారు. అనంతరం నూతన మండల ప్రెసిడెంట్‌గా పూర్ణస్వామి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, అసోసియేట్ అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు సుశీల, రాములు, మహిళా కార్యదర్శిగా సుశీల, రాఘవేందర్, రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పౌరహక్కుల సంఘం నాయకులను విడుదల చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

అచ్చంపేట, సెప్టెంబర్ 14 : ఖమ్మం జిల్లాలోని మణుగూరులో తెలంగాణ పౌరహక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, ప్రధానకార్యదర్శి నక్క నారాయణరావులతో పాటు 14 మందిని ఖమ్మం జిల్లా పోలీసులు అరెస్టు చేశారని వారిని వెంటనే విడుదల చేయాలని టీపీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ అంబయ్య, కేఎన్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, టీఎఫ్‌ఏడీ జిల్లా కన్వీనర్ నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం మన్ననూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వారంకిందట భద్రాది కొత్తగూడెం జిల్లా రఘునాథపాలెం అటవీలో జరిగిన ఎన్‌కౌంటర్‌కు సంబంధించి నిజనిజాలు సేకరించి బయట ప్రపంచానికి తెలియజేసేందుకు వెళ్లిన నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని బలవంతంగా నిర్బంధించారన్నారు. కాంగ్రెస్ విధానాలకు స్వస్తిపలికి ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

లక్ష్మీనర్సింహస్వామికి అభిషేకం చేస్తున్న ఆలయ అర్చకుడు

కొల్లాపూర్, సెప్టెంబర్ 14 : కొల్లాపూర్ మండలం సింగోటంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామివారికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచే స్వామి వారి అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చనలు జరిగాయి. శనివారం కావడంతో ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు సతీశ్‌కుమార్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

శనైశ్చరాలయంలో..

బిజినేపల్లి, సెప్టెంబర్ 14 : మండలంలోని నందివడ్డెమాన్ గ్రామంలోని శనైశ్చరాలయంలో శనివారం పూజరులు శనేశ్వరుడికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకంగా తిలతైలాభిషేకాలు, పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు విశ్వనాథశాస్త్రి, కమిటీ చైర్మన్ గోపాలరావు, సభ్యులు వీరశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, అర్చకులు శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

శనైశ్చరుడికి పూజలు చేస్తున్న భక్తులు

జోనల్ స్థాయి క్రీడా పోటీలకు 32మంది విద్యార్థులు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఏకలవ్య ఉపాధ్యాయులు

వెల్దండ, సెప్టెంబర్ 14 : మండలంలోని గుండాల ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులు వెల్దండ మోడల్ స్కూల్‌లో జరిగిన ఎస్‌జీఎఫ్ క్రీడల ఎంపికలో ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా 32 మంది విద్యార్థులు తమ సత్తా చాటి కబడ్డీ, కోకో, వాలీబాల్ క్రీడాల్లో రాణించి జోనల్ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు వైస్ ప్రిన్సిపాల్ సుమన్ తెలిపారు. విద్యార్థులను అధ్యాపకులు భాస్కర్, వ్యాయమ ఉపాధ్యాయులు దేవి, అశీశ్‌యాదవ్ అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

చారకొండ, సెప్టెంబర్ 14: మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన నజీర్ ఇటీవల మృతి చెందాడు. శనివారం బీఆర్ఎస్ యువ నేత భిక్షపతియాదవ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు మహమ్మద్ భాషా, శ్రీనివాస్‌గౌడ్, హమీద్, జాఫర్, వెంకటయ్యాదవ్ ఉన్నారు.

అన్నారంలో వైద్య శిబిరం

వంగూరు, సెప్టెంబర్ 14 : మండలంలోని అన్నారంలో శనివారం మండల వైద్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాలు అందించడంతో పాటు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బంది గ్రామస్తులకు వివరించారు. అనంతరం ప్రజలకు పరీక్షించి మందులను అందించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రోజమ్మ, ఏఎన్‌ఎం జ్యోతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో కనిపించే దేవుళ్లు మన గురువులు

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సభ్యులు

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 14: మన తలరాత రాసేది బ్రహ్మదేవుడు అయితే మనలను జీవితాన్ని తీర్చిదిద్దే వారే ఉపాధ్యాయులు అని, అటువంటి ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి సన్మానం చేయడం మన లయన్స్‌క్లబ్‌కి ఎంతో గర్వకారణమని లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వర్‌రావు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్‌కు చెందిన ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, బుసిరెడ్డి శ్రీదేవిలను లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించి మెమోంటోలు అందజేశారు. ఈసందర్భంగా నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ తెప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ గురువులను సన్మానించడం సంతోషంగా ఉందని, తల్లిదండ్రుల తర్వాత గురువులదే స్థానం అన్నారు. కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి ప్రేమ్‌కుమార్‌రెడ్డి, జోన్ చైర్మన్ శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న యువకులు

కొనసాగుతున్న గణపతి నవరాత్రి పూజలు

నాగర్‌కర్నూల్/పెద్దకొత్తపల్లి/బిజినేపల్లి/బల్మూరు, సెప్టెంబర్ 14 : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంతోపాటు ఆయా మండలాల్లోని గ్రామాల్లో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శనివారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనాభాస్కర్‌గౌడ్ గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి వేళల్లో ప్రతి గణపతి వద్ద చిన్నారులు, యువతులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలతో పట్టణంలో కనువిందు నెలకొన్నది. బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణపతులకు పూజలు కొనసాగుతున్నాయి. బిజినేపల్లిలోని సంతోష్‌నగర్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథునికి శనివారం ఎస్సై నాగశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఎస్సై దంపతులకు యూత్ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం అన్నప్రసాద పంపిణీ నిర్వహించారు. అలాగే పెద్దకొత్తపల్లి మండలంలోని సాతాపూర్, జొన్నలబొగుడ, దేవునితిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో ఐదు రోజులుగా గణనాథులకు నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవ కమిటీ సభ్యులు వేడుకలు జరుపుకుంటున్నారు. పెద్దకొత్తపల్లిలోని వినాయక యూత్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ నర్సింహ అన్నప్రసాదం పంపిణీ చేశారు. బల్మూరు మండలంలోని గణపయ్యలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మండపాల వద్ద దాతలు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బాబురావు, పోలీస్ సిబ్బంది, కమిటీ సభ్యులు జశ్వంత్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ప్రశాంత్, సింగిల్ విండో డైరెక్టర్ చంద్రయ్య, శివకుమార్, ఎల్లయ్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ : సంతబజార్‌లో పూజలు చేస్తున్న యూత్ సభ్యులు

నాగర్‌కర్నూల్ : అన్నప్రసాదం వితరణ చేస్తున్న దృశ్యం

బిజినేపల్లి : అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

భక్తిశ్రద్ధలతో గణేశ్ నిమజ్జనం

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 14 : తిమ్మాజిపేట మండలం గుమ్మకొండ, కొడుపర్తి గ్రామాల్లో శనివారం గణేశ్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఏడు రోజులపాటు కొలువుదీరి పూజలందుకున్న గణనాథులను అందంగా ఆలంకరించిన వాహనాల్లో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. బాజాలు, డీజే సౌండ్స్, పటాకుల మోతల మధ్య యువకుల నృత్యాలు, మహిళల బొడ్డెమ్మల మధ్య వినాయకుడిని ఊరేగింపు నిర్వహించి సమీప చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

లింగాల : నృత్యం చేస్తున్న యువకులు

లింగాల మండలంలో..

లింగాల, సెప్టెంబర్ 14 : మండలంలోని ధారారం గ్రామంలో శనివారం గణేశ్ నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడు రోజులుగా బంజారకాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడిని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానవీధుల గుండా మహిళలు, యువకులు చిందులేసి గ్రామానికి సమీపంలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రాథోడ్, బాలాజీ, దస్తగిరి, గోపాల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియోక్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748